విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 11 ఏప్రిల్ 2025 8 పేజీలు

- నివేశన స్థలాలు దక్కే వరకు పోరాటం
- రెండు సెంట్లు వంతున భూమి ఇవ్వాలి
- భరోసా పత్రాలు కాదు భూ పట్టాలు కావాలి
- ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలు కేటాయించాలి
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- అగ్రహారం భూములను కొల్లగొట్టాలని చూస్తే ఊరుకోం

ఒంగోలులో ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇవ్వాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్

ఇళ్ల స్థలాల కోసం ఒంగోలులో కదం తొక్కిన పేదలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలులోని ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నివేశిత స్థలాల కోసం సీపీఐ ఆధ్వర్యంలో ఒంగోలులోని పేదలు కదం తొక్కారు. గత ప్రభుత్వం అగ్రహారం వద్ద ఇచ్చిన నివేశన స్థలాలను రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్ నారాయణతో పాటుగా సీపీఐ శ్రేణులు, లబ్ధిదారులు, పేదలు పరిశీలించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ ఒంగోలు నగరంలోని ప్రతి పేదవాడికి నివేశిత స్థలాలు రెండు సెంట్లు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ రాష్ట్ర మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి 430 ఎకరాలను ప్రజాధనంతో పేదల కోసం కొనుగోలు చేశారన్నారు. అయితే పేదలకు స్థలాల పట్టాలు ఇవ్వకుండా, పొజిషన్ చూపకుండా, భరోసా పత్రాలు ఇవ్వటం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీగా ప్రకటనలు చేశారే తప్ప ఒక్క మౌలిక సదుపాయం కూడా కల్పించడం లేదని అన్నారు. పార్టీలకతీతంగా గత ప్రభుత్వం స్థలాలు కేటాయించి ఉంటే నేడు ఒంగోలులో ఇళ్ల స్థలాల సమస్య ఉండేది కాదన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన హామీ మేరకు ఒంగోలు నగరంలో పేదలకు రెండు సెంట్లు చొప్పున నివేశిత స్థలాలు ఇవ్వాలన్నారు. ఒంగోలులో పేదలకు 20 సంవత్సరాల క్రితం ఇళ్ల స్థలాలు పంచారన్నారు. ఒంగోలులో మిగతా 2 లో ...

అప్పుడే..దాహం కేకలు

కొచ్చెర్లకోట పంచాయతీకి రెండు నెలలుగా రాని సాగర్ జలాలు

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని కొచ్చెర్లకోట పంచాయతీలోని గ్రామాలకు తాగునీరు ఇవ్వాలంటూ ప్రజలు వాపోతున్నారు. వేసవి రాక ముందు నుండే సుమారు 2 నెలలుగా తమ గ్రామాలకు సాగర్ జలాలు రాక పోవటంతో తాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ వాపోతున్నారు. పంచాయతీలోని బసిరెడ్డిపల్లి, సిద్ధాయపాలెం, నారపురెడ్డిపల్లి, కట్టకిందపల్లి, పుల్లాయపల్లి గ్రామాల్లో సుమారు 6 వేలకు పైగా జనాభా నివసిస్తున్నారు. చేతి పంపులకు సైతం నీరు అడుగంటి మొరాయిస్తున్న దుస్థితి నెలకొంది. ఈ ప్రాంతంలో నీటిలో ఫ్లోరిన్ శాతం అధికంగా ఉండటంతో తాగేందుకు వీలు పడదు. మినరల్ వాటర్ రోజూ కొనుగోలు చేసి తాగాలన్నా ప్రజలకు భారంగా మారింది. గతంలో సాగర్ జలాలు వారానికి మిగతా 2 లో ...

సాగర్ నీటితోనే దాహం తీరేది..

గొంగటి పోలిరెడ్డి, బసిరెడ్డిపల్లి



మా ప్రాంతంలో చేతి పంపు నీటిలో ఫ్లోరిన్ అధికంగా ఉంది. మినరల్ వాటర్ ప్లాంట్‌లలో సైతం నీరు అర కొరగానే శుద్ధి అవుతున్నాయి. దాహం తీరేందుకు స్వచ్ఛమైన వనరు సాగర్ జలాలే. ఆ నీటిని భర్తీ చేయగల మరొక వనరు మాకు అందుబాటులో లేదు. పైపులైన్ మరమ్మతులు వెంటనే చేపట్టి సాగర్ జలాలు అందించి దాహం తీర్చాలి.

రెవెన్యూ సమస్యల పరిష్కరించాలి

- తహసీల్దార్ల పైనే బాధ్యత
- కలెక్టర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : క్షేత్ర స్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల్ క్రిష్ణతో కలసి ఆర్డీఓలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లతో సమావేశమై రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, క్షేత్ర స్థాయిలో పరిష్కారం కోసం వచ్చిన రెవెన్యూ సమస్యల వివరాలను, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై గ్రామాల వారీగా మండల యాక్షన్ ప్లాన్‌ను రూపొందించాలని కలెక్టర్ తహసీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో, పిజిఆర్ఎస్‌లో వచ్చిన రెవెన్యు అంశాలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ సదస్సులు, పీజీఆర్ఎస్‌లో వచ్చిన వినతులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఆ సమస్యను పరిశీలించి, పిటిషన్‌దారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి మీ సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించాలని తెలిపారు. సమస్య పరిష్కారం వీలుకాని పక్షంలో ఏ కారణం చేత పరిష్కారం వీలు కాదో సంబంధిత లబ్ధిదారునికి స్పష్టంగా తెలియ చేయాలన్నారు. రెగ్యుల రైజేషన్ స్కీం 2025 ప్రక్రియపై తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండలాల వారీగా వున్న రెవెన్యూ సమస్యల వివరాలను సంబంధిత తహసీల్దార్ నుండి జిల్లా కలెక్టర్ అడిగితెలుసుకున్నారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డీఓ శ్రీమతి లక్ష్మీప్రసన్న, జిల్లాలోని అన్నీ మండల తహసీల్దార్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

36 ద్విచక్ర వాహనాలు స్వాధీనం 6లో

కోలాహాలంగా విద్యుత్ ప్రభల ఏర్పాటు 2లో..

ఘనంగా విజయాంజనేయస్వామి తిరుణాల

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక పాపులమ్మ పూర్వ ఆశ్రమ ఆవరణలో కొలువైన శ్రీ విజయాంజనేయస్వామి, శ్రీసుబ్రమణ్యేశ్వరస్వామి వారి 18వ వార్షికోత్సవం తిరుణాల మహోత్సవం ధర్మకర్త శిరిగిరెడ్డి బాలిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగింది. స్వామి వారికి ఉదయం నుండి గణపతి పూజ, అఖండ జ్యోతి, పంచామృత అభిషేకాలు, మండపారాధన, సహస్ర నామ తమలార్చన వంటి ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు రెంటచింతల హరిక్రిష్ణ శర్మ నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా, మహిళలు పొంగళ్ళు వండి నైవేద్యం సమర్పించారు. వచ్చిన ప్రజలకు భారీ అన్నదానం చేశారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బాలిరెడ్డి తెలిపారు.

సంఘ సభ్యుల అవసరాలు గుర్తించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులు యొక్క అవసరాలుగుర్తించాలని వెలుగు ఏపీఎం ఎం హనుమంతరావు అన్నారు. మండలంలోని పూరిమెట్ల గ్రామంలో గురువారం స్వయం సహాయక సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివో ఏల ద్వారా ఎన్యుమరేటర్లు గ్రామాల్లో నమోదు కార్యక్రమం చేపట్టి కుటుంబ సభ్యులు వివరాలతో పాటు వారి అవసరాలను గుర్తించి రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. గ్రూపు సభ్యుల యొక్క రుణ వివరాలు, సభ్యుల యొక్క వార్షిక అవసరా లైన వ్యవసాయం, వ్యాపారం, జీవనోపాదులు అభివృద్ధి కొరకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి కే కోటేశ్వరరావు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సైకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కె.కమలాకర్‌ను మండల టిడిపి నాయకులు గురువారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై కమలాకర్ మండలంలోని పరిస్థితులపై వారితో చర్చించారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవించేలా నాయకులు సహకరించాలని కోరారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ వేముల పద్మావతి జానకిరామయ్య, ఉమామహేశ్వరపురం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాటూరి గురవయ్య, గంగినేని రామంజి, ఎలిగందల రమేష్, వెంగళరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అప్పుడే..దాహం కేకలు

(మొదటిపేజీ తరువాయి)

రెండు సార్లు అయినా తప్పక వచ్చేవని, ఫ్లోరిన్ సమస్య ఉండదు కాబట్టి దాహం తీర్చుకునేందుకు మంచి జల వనరుగా ఉండేదని గ్రామస్తులు చెప్తున్నారు. అధికార పార్టీ వారు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి సొమ్ము చేసుకునేందుకే సాగర్ జలాల సరఫరా కావాలనే నిలుపదల చేశారంటూ పలువురు ఆరోపిస్తుండటం గమనార్హం. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఇప్పటికే పలుమార్లు విన్నవించినా ఫలితం లేదంటూ పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమ గ్రామాలకు సాగర్ జలాలు అందించి దాహం తీర్చాలంటూ కోరుతున్నారు.

పైపులైన్ మరమ్మతులు చేస్తున్నాం:..
వై.కిరణ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

ఆయా గ్రామాలకు వెళ్ళే పైపులైన్ మరమ్మతుల పనులు చేయిస్తున్నాం. పైపులైన్ చాలా పాతది కావటంతో లీకుల బెడద అధికంగా ఉంది. మొత్తం 10 గ్రామాలకు 63 ట్రిప్పులు ట్యాంకర్ నీరు అందించేలా చర్యలు చేపట్టాం. వేసవిలో తాగు నీటి ఎద్దడి లేకుండా మా సిబ్బంది పని చేస్తున్నారు. మరో రెండు, మూడు రోజుల్లో మరమ్మతులు పూర్తి చేసి సాగర్ జలాలు సరఫరా చేస్తాం.

కోలాహాలంగా విద్యుత్ ప్రభల ఏర్పాటు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని గుమ్మళ్ళం పాడు గ్రామంలోని వేం చేసియన్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి 60వ వార్షికోత్సవ తిరుణాలకు కోలహలముగా టిడిపి వైసిపి పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసారు. అలాగా పూజారి అన్నా శ్రీనివాసరావు బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ సంతనూతలపాడు శాసనసభ్యులు బివిన్ విజయకుమార్ జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. టిడిపి వైసిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభల వద్ద నిర్వహించిన డాన్సులు పలువురిని ఆకట్టుకున్నవి. ఒంగోలు డి ఎస్ పి రాయపాటి ఒంగోలు సిఐ శ్రీకాంత్ ఎస్ఐ అజయ్ బాబు ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా సీసీ కెమెరాలు డ్రోనులుఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ సంతనూతలపాడు నియోజకవర్గంలో 25 కోట్ల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు తారు రోడ్డు లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాబోయే నాలుగేళ్లలో నియోజకవర్గంలో మరింతగా అభివృద్ధిని చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతున్నట్టు తెలిపారు. ప్రసన్నాంజనేయ స్వామి ఆలయమునకు వెళ్లే రహదారికి రోడ్డు భక్తులకు సత్రాలు టాయిలెట్ తదితర సౌకర్యాలు కల్పించాలని టిడిపి నేతలు బొడ్డపాటి వెంకటరమణారావు బొడ్డపాటి చంద్రశేఖర రావు వారి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే దర్శి ఎమ్మెల్యే జిల్లా వైసీపీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఒంగోలు వైసిపి ఇన్చార్జ్ చుండూరి రవి సంత నూతలపాడు మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచి ప్రసంగించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ బుడంగుంట విజయ వైస్ ఎంపీపీలు తన్నీరు రాగమ్మ మోహన్ రావు మండవ సులోచన వెంకటనారాయణ మాజీ సొసైటీ దుంపా ఎల్లమందరెడ్డి చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు జడ్పిటిసిలు వేమా శ్రీనివాసరావు దుంపా రమణమ్మ సర్పంచులు షేక్ పాత్యా సాహెబ్ తలారి వెంకట్రావు ఎంపీటీసీఎల్ నాగేశ్వరరావు వైసీపీ నాయకులు బొడ్డపాటి శ్రీనివాసరావు ఎం సుబ్బారావు మంగపాటి శ్రీను బి ఆంజనేయులు బ్రహ్మయ్య దుంపా ఎల్లమందరెడ్డి మండవ వెంకటనారాయణ దమ్మాల శ్రీనివాసరావు తలారి కోటయ్య టిడిపి నాయకులు రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకస్వాములు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల ప్రధాన కార్యదర్శి తాటి తోటి నరసింహారావు మాజీ సర్పంచులు నెప్పలి కనకయ్య నెప్పలి సుబ్బారావు సువ్వల రాఘవరావులు టిడిపి గ్రామ అధ్యక్షులు మొలకలపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాళ్లవాగు ఆక్రమణలపై విచారణ

పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్, ఒడా అధికారులు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పంచాయతీ పరిధి పుల్లలచెరువు రోడ్డులోని రాళ్లవాగు ఆక్రమణలపై అధికారులు గురువారం విచారణ నిర్వహించారు. సర్వే నెంబరు 28లో ఆక్రమణలను తొలగించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానికులు కలెక్టర్కు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. కలెక్టర్ ఆదేశాలతో డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామకృష్ణ, ఒడా ప్లానింగ్ అధికారి బాబురావు తన సిబ్బందితో కలిసి విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. వాగు పక్కనే ఉన్న వెంచర్కు సంబంధించిన సర్వే రిపోర్టు తయారు చేసి ఇవ్వాలని మండల సర్వేయర్ను ఆదేశించారు. అలాగే రాళ్ల వాగు వద్ద పార్క్ ఏర్పాటుకు అనుమతులు ఉన్నాయా అంటూ పంచాయతీ కార్యదర్శి ఈదుల రాజశేఖర రెడ్డి, రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారు ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు. అందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని డిప్యూటీ కలెక్టర్ చెప్పారు. అలాగే ఫిర్యాదుదారులకు సంబంధించి ఏమైనా ఆధారాలు (రికార్డులో నమోదై) ఉన్నాయా అని ఇన్చార్జి తహసీల్దారు శైలేంద్రకుమార్‌ను అడిగారు. రికార్డులు పరిశీలిస్తామని ఇన్చార్జి తెలియజేశారు. వాటికి సంబంధించి పత్రాలు ఉన్నాయా అని ఫిర్యాదుదారులను అడగడంతో అందుకు సంబంధించిన రికార్డులు మొత్తం గత రెవెన్యూ అధికారులు మాయం చేశారని, వాటి వివరాలు గత కొన్నేళ్లుగా అడిగిన ఇవ్వడం లేదని ఫిర్యాదుదారులు డిప్యూటీ కలెక్టర్కు తెలిపారు. రాళ్లవాగుకు సంబంధించి పూర్తి సర్వే చేసి గురువారం సాయంత్రంలోపు ఇవ్వాలని సర్వేయర్లను ఆదేశించారు. కార్యక్రమంలో ఒడా జూనియర్ ప్లానింగ్ అధికారిని శారద, కార్యదర్శి రాజశేఖరరెడ్డి, ఫిర్యాదుదారులు తుమాటి సాలెమ్మ, గుర్రం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఒంగోలులో ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

పేదలు ఒక్కొక్క ఇంటిలో రెండు మూడు కుటుంబాలు కలిసి జీవిస్తున్నాయన్నారు. అద్దెలు కట్టలేక పేదలు అల్లాడుతున్నారన్నారు. అలాగే టిట్కో గృహాలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈపాటికే పట్టణంలో నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఇంటి నిర్మాణానికి రూ. ఐదు లక్షలు కేటాయించాలన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ కోట ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు దాటుతున్నప్పటికీ పేదవారికి నివేశిత స్థలాలు అందించడంలో విఫలమైందన్నారు. అగ్రహారం భూములను కొల్లగొట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ఎర్రజెండాలు పాతి, పేదలకు అండగా నిలుస్తామన్నారు, అవసరమైతే జైలుకు వెళ్లడానికి అయినా సిద్ధమన్నారు. అగ్రహారం భూమిపై పేదలదే హక్కు అన్నారు. పేదల గురించి మాట్లాడేది, ఆలోచించేది ఎర్రజెండా మాత్రమే అన్నారు. అగ్రహారం భూములలో భరోసా పట్టాలి ఇచ్చిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అధికారం పోగానే తన స్వలాభం కోసం పార్టీ మారారే తప్ప, పేదలకు ఇచ్చిన భూములు గురించి పట్టించుకోలేదన్నారు. ఒంగోలులో పేదలకు భూమి తెచ్చే వరకు సిపిఐ అండగా ఉంటుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో దాదాపు 50 వేలకు పైగా కుటుంబాలు సొంత ఇల్లు లేక అల్లాడుతున్నారన్నారు. వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే ఈపాటికే సరళా దేవి నగర్‌లో నివాసముంటున్న 200 కుటుంబాలకు, దత్తాత్రేయ కాలనీలో నివాసం ఉంటున్న 150 ఎస్టీ కుటుంబాలకు, కార్మిక నగర్‌లో నివాసముంటున్న 150 కుటుంబాలకు నివేశిత స్థలాలు పట్టాలు ఇవ్వాలని, ఆయా కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ధర్నాకు ఒంగోలులోని పేదలు భారీగా హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ తమ ప్రతినిధిగా డిఆర్ఓను ధర్నా ప్రాంగణానికి పంపారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సిపిఐ శ్రేణులు డిమాండ్ చేస్తున్న తీరుగానే ప్రభుత్వం కూడా పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు నివేశిత స్థలం ఇవ్వటానికి సుముఖంగా ఉందన్నారు. అలాగే ఇచ్చిన అన్ని అర్జీలను పరిశీలించి అర్హులందరికీ ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, వడ్డే హనుమారెడ్డి, కే వీరారెడ్డి, ఆర్ రామకృష్ణ, ఎం విజయ, ఎస్ మురళి, సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, సిపిఐ నాయకులు ఆర్ లక్ష్మి, ముత్తని అంజయ్య, గద్దల రవి, గద్దల బాలకోటయ్య, ప్రభాకర్ వందలాది మంది పేదలు మహిళలు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

అన్యాక్రాంతమైన అసైన్మెంట్ భూములను పేదలకు పంచాలి

సీపీఐ నేతలు సయ్యద్ యాసిన్, రమేష్, మౌలాలి డిమాండ్

విశాలాంధ్ర – కనిగిరి: అర్హులైన పేదలందరికీ ఇంటి నివేశ స్థలాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ముందు సామూహిక దీక్ష కార్యక్రమాన్ని సిపిఐ కనిగిరి డివిజన్ సమితి చేపట్టడం జరిగింది. ఈ దీక్ష కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా పేద ప్రజల బ్రతుకులలో మార్పు రావడంలేదన్నారు. నేటికీ ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డుల కోసం పోరాటం జరుగుతుంది అంటే నేటి పాలకుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమన్నారు. ప్రతి పేదవాడికి నివేశ స్థలము కల్పించాల్సిన బాధ్యత పాలకులపై ఉన్న వారు పట్టించుకోవడం లేదన్నారు. కనిగిరి పరిధిలోని చాకిరాల రోడ్డులో నిర్మించిన దాదాపు 1286 టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. మండలంలోని ఈదరవాగు ప్రాంతం అజీస్ పురంలో రెవిన్యూ సర్వేనెంబర్ 541లో నివాసముంటున్న 40 కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి తక్షణమే ఇంటి నిర్మాణాలు మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కనిగిరిలోని పొగాకు బోర్డు వద్దగల యలమంద రెడ్డి కాలనీలో నివాసాలు ఏర్పాటు చేసుకున్న 150 కుటుంబాలకు పట్టాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న డివిజన్ కేంద్రాలలో సామూహిక దీక్షలలో భాగంగా కనిగిరి ఆర్డీవో కార్యాలయం ముందు దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ముందుగా కనిగిరిలోని దర్శి చెంచయ్య భవన్ సిపిఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా ఆర్డీవో కార్యాలయమునకు చేరడం జరిగినది. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఇంటి నివేశ స్థలాలు ఇవ్వాలని. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు మాట్లాడుతూ అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ అసైన్మెంట్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమిలేని ప్రతి పేద కుటుంబానికి మూడు ఎకరాల భూమిని పంపిణీ చేయాలని భారత్ కమ్యూనిస్టు పార్టీ తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు రామాంజి, కరుణానిధి, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, సిఎస్ పురం మండల కార్యదర్శి యస్ కే వై పెదమస్తాన్, జూపల్లి కోటేశ్వరరావు, ఏఐటియుసి నాయకులు షేక్ యాసిన్, కాశిం పీరా, పుట్టా సుబ్బారావు, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఆర్. అంజమ్మ, జి. తిరుపాలు, జి రమణయ్య, సయ్యద్ షరీఫ్, అంకమ్మ, సూరిబాబు, కసమర్ల కృష్ణారెడ్డి, ప్రసాదు పాల్గొన్నారు.

వైఎస్.భారతిపై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : వైయస్ భారతిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై స్థానిక పోలీస్ స్టేషన్లో వైసీపీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమం వైసీపీ సీనియర్ నాయకులు ఆళ్ల ఆంజనేయ రెడ్డి, యువత నియోజక వర్గ అధ్యక్షులు ఆళ్ల కృష్ణ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సరళ కుమారీ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ముందుగా వైయస్సార్ విగ్రహం వద్దనుండి వైసీపీ నాయకులు కార్యకర్తలతో భారీగా స్థానిక పోలీస్ స్టేషన్ వరకు తరలివచ్చారు. అనంతరం ముఖ్య నాయకులు యస్ఐ శివబసవరాజుకు ఫిర్యాదు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి భార్య అయినా వైయస్ భారతిపై చేబ్రోలు కిరణ్ చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదని అన్నారు. కావాలనే కొందరు వ్యక్తులు ఇలాంటి వ్యాఖ్యలు చేసేవిధంగా వెనుక ఉండి ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. మహిళా పై ఇలాంటి వ్యాఖ్యలు చేసే ప్రతి ఒకరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో కుడి తీవ్ర ఉద్యమం చేయడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శేషం రంగబాబు, మోహన్ దాస్, కోటి, దావీదు, గాలయ్య, రాజారావు, బాల కోటిరెడ్డి, మరికొందరు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

జీవనోపాదుల ప్రణాళికలు సక్రమంగా తయారు చేయాలి

విశాలాంధ్ర-కొండపి : స్వయం సహాయక సంఘ సభ్యులకు ఆర్థిక, జీవనోపాదుల ప్రణాళికలను సక్రమంగా తయారు చేయాలని డిఆర్డిఏ జిల్లా పిడి టి నారాయణ వెలుగు సిబ్బందికి సూచించారు. కొండేపి మండల డిఆర్ డి ఏ -వెలుగు కార్యాలయాన్ని గురువారం టిజనారాయణ ఆకస్మికంగా సందర్శించారు. వెలుగు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు మండలంలో జరుగుతున్నటువంటి ఆర్థిక జీవనోపాధి ప్రణాళికల తయారు పట్ల సీసీల మరియు గ్రామ సంఘాల వారీగా పురోగతినిపై పరిశీలించారు. తప్పులు దొరలకుండా సక్రమమైనటువంటి నివేదికలు తయారు చేసి త్వరితగతిన ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 1533 గ్రామ సంఘాలు, 45 561 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయని తెలిపారు. వీరికి సంబంధించి ప్రతి కుటుంబానికి ఈ ప్రణాళికలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఈ రోజు నాటికి జిల్లాలో 70శాతం వరకు జిల్లాలో ప్రణాళికలు తయారు చేయడం పూర్తి చేసినట్లు తెలియజేశారు.మండలంలో పనిచేస్తున్నటువంటి వివోఏల పనితీరుని మెరుగుపరచుకొని ప్రభుత్వ సేవలను వారి పరిధిలో ఉన్నటువంటి స్వయం సహాయక అసంఘ సభ్యులకు పారదర్శకతతో సక్రమంగా అందించే విధంగా పనిచేయాలన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమం నిమిత్తం ఎంపిక చేసినటువంటి ఎన్యూమరేటర్స్ కూడా వారికి కేటాయించినటువంటి 50నుండి 60 కుటుంబాలను సందర్శించి ఈ కార్యక్రమం పట్ల పూర్తి అవగాహన కల్పించి నివేదికలు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం బి గోపీనాథ్ , సీసీలు డి మల్లికార్జున కే రామానుజులు కే రమణమ్మ అకౌంటెంట్ కోటేశ్వరి పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండల కేంద్రంలో వున్న శ్రీ లక్ష్మీ బాలాజీ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణము నందు అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు గురువారం గుంటూరు వ్యవసాయ కమిషనర్ కార్యాలయం వ్యవసాయ సంచాలకులు బాల భాస్కర్, వ్యవసాయ అధికారి జి.మోహన్ కుమార్, ఆధ్వర్యంలో నిర్వహించారు. వేద సీడ్స్, అమర్ బయోటెక్,టెర్రా అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్, రాశి సీడ్స్,నూజివీడు సీడ్స్, శ్రీ సత్య అగ్రి బయోటెక్ కంపెనీల నమూనాలను సేకరించారు. నాణ్యత ప్రమాణ పరీక్షలైనటువంటి హెర్బిసైడ్ టోలరెన్స్ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షల్లో అన్నీ నమూనాలు నాణ్యత ప్రమాణాలకు అనుగుణముగా ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఎవరైనా విత్తన డీలర్లు కల్తీ విత్తనములు అమ్మినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మరియు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ప్రకాశం జిల్లా కార్యాలయం సాంకేతిక వ్యవసాయ అధికారి రమేష్ త్రిపురాంతకం మండల వ్యవసాయ అధికారి శ్రీమతి కే నీరజ పాల్గొన్నారు.

జాయింట్ సర్వే నిర్వహించిన అధికారులు

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని గంగదొనకొండ గ్రామ సర్వే నెంబరు 88 సర్వేనెంబర్ 90లో 799. 40 ఎకరాల భూమిని సీబీజీ ప్లాంటుకు కేటాయించి పలు పనులు జరుగుతున్న తరుణంలో ఫారెస్ట్ అధికారులు మాకు సంబంధించిన భూములుగా ఉన్నాయని పనులు నత్త నడక జరుగుతున్న తరుణంలో గురువారం జిల్లా ఫారెస్ట్ అధికారులు, కనిగిరి ఆర్డిఓ రెవెన్యూ అధికారులు అందరి సమక్షంలో జాయింట్ సర్వే ను నిర్వహించారు. ఫారెస్ట్ అధికారులు వాళ్లకున్న పరిధిలో నాయుడుపాలెం భాగాపురం చందవరం ఏరియాలో హద్దురాళ్లను చూపుతో ఫారెస్ట్ రెవెన్యూ డిపార్ట్మెంట్ల అధికారుల సమన్వయముతో సర్వేను నిర్వహించారు. అనంతరం అధికారులు ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తామని తెలియజేశారు. జిల్లా ఫారెస్ట్ అధికారి వినోద్ కుమార్ అసిస్టెంట్ అధికారి శ్రీనివాసరావు కనిగిరి రెవిన్యూ డివిజన్ల అధికారి కేశవర్ధన్ రెడ్డి మండల తాసిల్దారు గద్దల రజనీకుమారి ఆర్ఐ నాగరాజు వీఆర్వోలు హనుమంతరావు ఆంజనేయులు సర్వేర్లు గోపి ఆనందు పాల్గొన్నారు.

టీడీపీ ప్రభ తరలింపు

విశాలాంధ్ర -చీమకుర్తి : గురువారం టీడీపీ ప్రభ తడికను రామతీర్థ గంగమ్మ తిరుణాల సందర్భంగా రామతీర్థంలో ఈనెల 12వ తేదీ జరుగు తిరునాళ్లకు వైభవంగా నిధికి చేర్చారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్నటువంటి ప్రధాన నాయకులు, అభిమానులు కార్యకర్తలు విరివిగా పాల్గొని జయప్రదం చేశారు.

ఆస్పత్రి అభివృద్ధికి డైరెక్టర్స్ కృషి చేయాలి

టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ డైరెక్టర్లగా నియమితులైన మోబీనా షేక్ మౌలాలి, నర్సింగ్ సాంబయ్యలు వైద్యశాల అభివృద్ధికి కృషి చేయాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక టిడిపి మండల కార్యాలయంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్స్‌గా నియమితులైన మౌలాలి, సాంబయ్యలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పువ్వాడి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎలాంటి పదవులను ఆశించకుండా కార్యకర్తలుగా పనిచేస్తున్న సాంబయ్య, మౌలాలిలను శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గుర్తించి వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులుగా నియమించడం అభినందనీయమన్నారు. అంకితభావంతో పనిచేసే సీనియర్లకు తప్పకుండా పార్టీలో గుర్తింపు లభిస్తుందన్నారు. మౌలాలి, సాంబయ్యలను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రతిభావంతుల టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ రావు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యదర్శి యస్.డి అమీర్ బాబు, క్లస్టర్ ఇంఛార్జి గుంటుపల్లి శ్రీనివాసులు, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య,, మార్నేని రామకృష్ణ యస్.కె హాజీ గౌస్ మన్నేపల్లి రమేష్ పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు

జయంతి వేడుకలకు 'నూకసాని'కి ఆహ్వానం

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ నెల 16వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కనిగిరిలోని ఎంబిఆర్ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహిస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకల కార్యక్రమానికి ఆహ్వానించుటకు గురువారం ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయమునకు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ మరియు ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు విచ్చేసి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ని వేడుకలకు తప్పకుండా రావాలని ఆహ్వానించారు. జిల్లా ఆర్యవైశ్య ప్రతినిధులు తమ ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను మరియు రాజకీయంలో వారికి సముచిత స్థానం కల్పించాలని జిల్లా అధ్యక్షులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, జిల్లా కోశాధికారి పల్లపోతు వెంకటేశ్వర్లు, ముప్పవల శ్రీనివాసులు, ఏ.సుబ్బారావు, కే.హనుమంతరావు, ఎం.వి సాయికుమార్, సూరే కిరణ్, కే. సాయికుమార్, ఎం.నాగరాజు పాల్గొన్నారు.

యూనికేర్ హోమియోపతి హాస్పిటల్‌ను ప్రారంభించిన దామచర్ల

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలోని 60వ అడుగుల రోడ్డు గుప్తాస్ కాంప్లెక్స్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన యూనికేర్ హోమియోపతి హాస్పిటల్ ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, 48వ డివిజన్ కార్పొరేటర్ వేమూరి భవాని పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - కనిగిరి: ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని స్థానిక ఆర్డీవో కార్యాలయము నందు గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల నాయకులు, బాధితులు వినతి పత్రం అందజేశారు. కనిగిరి ప్రాంతంలోని ఈదరవాగు, యలమందారెడ్డి కాలనీలలో నివాసముంటున్న నిరుపేదలకు పక్కా ఇళ్ల పట్టాలు అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్, సిపిఐ మండల కార్యదర్శి జి పి రామారావు ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న పేద కుటుంబాలకు పక్క గృహ పట్టాలు మంజూరు చేయాలన్నారు. కార్పొరేట్ సంస్థలకు ఆదాయ వనరులను చూపించే విధంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి తప్ప పేదలను పట్టించుకోవడం లేదన్నారు. పేదల ప్రభుత్వమని చెప్పుకుంటూ పేదల కనీస అవసరాలును తీర్చలేని స్థితిలో ప్రభుత్వాలు పాలకవర్గాలు పనిచేస్తున్నాయన్నారు. అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుపేదలకు పక్కా గృహ పట్టాలను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి జి పి రామారావు మాట్లాడుతూ ఈదరవాగు ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా పేద కుటుంబాలు ఇక్కడ నివాసముంటున్నారు. అయినా ఇప్పటివరకు వారికి పట్టాలు మంజూరు చేయలేదని ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి వారికి పక్కా గృహ పట్టాలను మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను కోరారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇక్కడ గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నామన్నారు. విద్యుత్ సౌకర్యం, సరైన రోడ్డు మార్గాలు వంటి కనీస వసతులు ప్రభుత్వం, కాని అధికారులు కాని కల్పించలేదన్నారు. కొందరు ఇక్కడ అక్రమంగా గుడిసెలు నిర్మించారని మీరు వెంటనే గుడిసెలు ఖాళీ చేయాలని మాపై ఒత్తిడి తెస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి మాకు పక్కా గృహ పట్టాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కరుణానిధి, ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, సిఎస్ పురం మండల కార్యదర్శి పెద్ద మస్తాన్, జూపల్లి కోటేశ్వరావు, మౌలాలి, ఏఐటియుసి నాయకులు ఖాసిం పీరా, పుట్ట సుబ్బారావు, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఆర్ అంజమ్మ, తిరుపాలు, రమణయ్య, షరీఫ్, అంకమ్మ, సూరిబాబు, కృష్ణారెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

మానసిక వికాసానికి క్రీడలు దోహదం

ఎస్పీ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ నెల 14 తేదీన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా భీమ్ సేవా సమితి, భీమ్ ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు, మంగమూరు రోడ్డులో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 3 తేది నుండి 13 వరకు జరుగుతున్న క్రికెట్ పోటీల కప్ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొని ట్రోఫీలను ఆవిష్కరించారు. ఈ టోర్నమెంట్ లో 40 జట్లు పాల్గొన్నాయి. ముందుగా గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఆ మహనీయుని చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు జిల్లా ఎస్పీ క్రికెట్ ఆడారు. అత్యుత్తమ క్రీడాస్ఫూర్తితో, తమ క్రీడా నైపుణ్యం ప్రదర్శించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్ప మేధావి, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త, రాజనీతిజ్ఞుడనని కొనియాడారు. ఆయన అణగారిన బలహీన వర్గాల అభ్యుదయం కోసం, కుల నిర్మూలన కోసం ఎంతగానో పాటుపడ్డారని, దళితులు, గిరిజనులు, బహుజనులు సామాజిక హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని, ఆయన సేవలు నేటి తరాల వారికి ఆదర్శమని, ఆయన స్ఫూర్తిని, త్యాగనిరతిని, నేటి తరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమ సమాజ స్థాపనకు, దేశ ప్రగతికి తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఈ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందన్నారు. ఆటల్లో పాల్గొనే క్రీడాకారులు తమ గెలుపు ఓటములను సమానంగా చూడాలని జిల్లా ఎస్పీ అన్నారు. నేటి యువత క్రికెట్ అంటే అది కేవలం క్రీడ మాత్రమే కాదని గ్రహించాలని, జట్టును స్ఫూర్తిమంతంగా నాయకత్వ లక్షణాలతో నడిపించడానికి ఇది ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. ప్రతి జట్టు క్రీడా నియమాలను పాటిస్తూ మంచి ప్రదర్శన కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు తాలూకా ఎస్సై అనిత, దాసరి కోటేశ్వరరావు, యం.ఆదినారాయణ, షిర్డీ సాయి బాబా స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

'పేస్'లో విద్యుత్ ఉత్పత్తిపై సెమినార్..

విశాలాంధ్ర-ఒంగోలు :స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు "విద్యుత్ ఉత్పత్తి మరియు సుంకం యొక్క ఆర్థిక అంశాలు " అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రిపుల్ ఐ.టి ఒంగోలు ట్రిపుల్-ఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్.జీ. జయరాజు హాజరయ్యారు. ఆయన విద్యుత్ ఉత్పత్తి, సుంకం యొక్క ఆర్థిక అంశాలు మీద విద్యార్థులకు అవగాహన కల్పించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కోర్ రంగం అవగాహన పొందాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్. జి.వి.కె మూర్తి మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగే ప్రతి సెమినార్ కు విద్యార్థులు హాజరవ్వడం వలన కొత్త అంశాలు గురించి అవగాహన పొందుతుంటారని మరియు ఎంతో ఉపయోగ దాయకమని పేర్కొన్నారు.

'పల్లెకు పోదాం'లో పాల్గొన్న 'నిడమానూరి'

విశాలాంధ్ర-ఒంగోలు : భారతీయ జనతా పార్టీ ఏపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి పల్లెకు పోదాం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు మండలంలోని సర్వేరెడ్డి పాలెంలో పార్టీ కార్యకర్తలు, గ్రామ నాయకులతో కలిసి గురువారం పర్యటించారు. బీజేపీ కార్యకర్తలతో కలిసి సర్వే రెడ్డి పాలెంలోని ఆలయాలను, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అక్కడి వారితో మాట్లాడారు. అనంతరం స్వచ్ఛ భారత్ లో భాగంగా ఆలయ ప్రాంగణం, రోడ్లు శుభ్రం చేశారు. అనంతరం చెరువును సందర్శించి పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామంలో బీజేపీ కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించిన ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. గ్రామ ప్రజలతో ముచ్చటించిన కల్యాణ్ చక్రవర్తి ప్రజలకు అందుతున్న వివిధ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.

పిల్లల పోషణలో ఆవశ్యకత

విశాలాంధ్ర - పర్చూరు : పిల్లల పోషణలో వెయ్యి రోజులు ఆవశ్యకత ప్రాముఖ్యమని సీడీపీవో సుభద్ర తెలిపారు.గురువారం స్థానిక పర్చూరులోని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ్ పక్వాడ పక్షోత్సవాలలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ తల్లులు గర్భస్థ దశ నుండి రెండు సంవత్సరాల వరకు పిల్లల పోషణ ఆవశ్యకతపై వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, తల్లులు పాల్గొన్నారు.

రాధాకృష్ణమూర్తి మృతికి ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని చిన్నందిపాడు గ్రామ తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు మండవ రాధాకృష్ణమూర్తి మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు.ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మంచి వ్యక్తిని కోల్పోయామని,రాధాకృష్ణమూర్తి మృతి టీడీపీకి,ఆయన కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు.

డీఎస్సీ అభ్యర్థులు దరఖాస్తులు అందించాలి

విశాలాంధ్ర - పర్చూరు : డీఎస్సీ 2025కు సంబంధించి ఎస్సీ,ఎస్టీ, బీసీ,ఈ బీసీ అభ్యర్థులు ఆన్‌లైన్ శిక్షణ కోసం దరఖాస్తుల అందించాలని ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్ గురువారం ప్రకటనలో తెలి పారు.ఆయా అభ్యర్థులు బాపట్లలోని ఎస్సీ,బీసీ సంక్షేమ కార్యాలయ అధికా రులకు దరఖాస్తుల అందించాలని తెలిపారు.అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎస్సీ అభ్యర్థులను కోరారు.

ఎన్‌సీసీ యూనిట్ ప్రారంభం

విశాలాంధ్ర - అద్దంకి : స్థానిక కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం లెఫ్టినెంట్ కల్నల్ ఎన్ఎస్ పరమార్ జెండా వందనం చేసి ఎన్‌సీసీ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి సైన్యం,పోలీస్,ఆర్పిఎఫ్ తదితర విభాగాల్లో ఉద్యోగాల ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.మోహన్‌రావు,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - అద్దంకి : గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు.పోషణ్ పక్వాడ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక శ్రీరాంనగర్ ఎస్టీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం నందు పోషకాహారంపై గర్భిణీలకు అవగాహన కల్పించారు. గర్భిణీలు,బాలింతలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు.గర్భిణీలకు సీమంతాలు చేశారు.కార్యక్రమంలో ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నేడు ఈశాన్య రామాలయంలో సీతారాముల కళ్యాణం

విశాలాంధ్ర - మార్టూరు : మార్టూరు గ్రామంలోని ఈశాన్య రామాలయంలో నేడు సీతా రాములవారి కళ్యాణంను శుక్రవారం ఉదయం 10 గంటలకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు.అనంతరం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ,సాయంత్రం గ్రామ ఉత్సవ కార్యక్రమం జరుగుతుందని కావున భక్తులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కమిటీ సభ్యులు తెలిపారు.

మహిళ భద్రత కోసం శక్తియాప్

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని డాక్టర్. ఎన్.టి.ఆర్ ఫుడ్ సైన్స్,టెక్నాలజీ, శ్రీచైతన్య జూనియర్ కళాశాలలలోని విద్యార్థినిలకు శక్తి యాప్‌పై మహిళా పోలీస్ స్టేషన్ సీఐ కె.శ్రీనివాసరావు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. శక్తి యాప్ ఆవశ్యకత,వినియోగం గురించి వివరించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శక్తి యాప్ మహిళల భద్రత కొరకు రూపొందించబడిందన్నారు. అత్యవసర పరిస్థితులలో పోలీస్ తక్షణ సహాయం అవసరమైనప్పుడు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆపదలో చిక్కుకున్న విద్యార్థినీలు యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే దగ్గరలోని పోలీసులకు నిమిషాల వ్యవధిలో ఆ ప్రదేశానికి చేరుకొని రక్షణ కల్పిస్తారన్నారు.మహిళలు ఒంటరిగా ప్రయాణం చేసే సమయంలో యాప్‌లోని సేఫ్ ట్రావెల్ ఆప్షన్ ఎంచుకుంటే సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడంలో సహాయపడుతుందన్నారు.యాప్‌లో మహిళలకు అవసరమైన సమాచారం పొందు పరచబడి ఉందన్నారు.సఖి ఒన్ స్టాప్ సెంటర్, అత్యవసర ఫోన్ నెంబర్లు,దగ్గరలోని పోలీస్ స్టేషన్,కార్యాలయాల వివరాలు వారి ఫోన్ నెంబర్ ఉన్నాయన్నారు.సఖి ఒన్ స్టాప్ సెంటర్ అందించే సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అండగా ఉంటుందన్నారు. ఫిర్యాదులు స్వీకరించడానికి జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఉమెన్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రతి మహిళా యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. బాపట్ల శక్తి బృందం ఎస్సై జనార్ధన్‌రావు, ఉమెన్ ఎస్సై ఎల్. లక్ష్మీరాజ్యం, కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

గిరిజన వృద్ధులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - కర్లపాలెం : ప్రతి నెల పదిమందికి చేయూత నిద్దాం చైతన్య పరుద్దాంలో భాగంగా కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పోలీసురావు నల్లమోతువారిపాలెంలో చేయూత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన రాచూరి సాంబయ్యకు బియ్యం,రెండు జతల బట్టలు,వంట సామాగ్రి,నిత్యవసర సరుకులను అందించారు. తదుపరి అక్కడ ఉన్న గిరిజన వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పోలీసురావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని బొంత సామ్యూల్ త్యాగరాజ్ వారి సహకారంతో నిర్వహించామని చెప్పారు.ఈ సందర్భంగా సింగపూర్‌లో ఉంటున్న త్యాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు బి.విజయకుమార్,కరుణ జీవన్ మినిస్ట్రీస్ సభ్యులు తుమ్మ కొండలు,వడ్లమూడి సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వేసవి కాలం ప్రారంభమై ఎండలు విపరీతంగా పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో పాదచారులు, పట్టణ ప్రజల దాహార్తి తీర్చేందుకు నియోజకవర్గంలోని అక్కాయపాలెం గ్రామపంచాయతీ పరిధిలో రామాపురం వెళ్లే దారిలో మన్నం ఫ్రైడ్ అపార్ట్మెంట్స్ ఎదురుగా చలివేంద్రాన్ని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో గొంతు ఎండిపోతూ చుక్క నీటి కోసం అల్లాడిపోతుంటామన్నారు.రోడ్డుపైకి వస్తే మండుటెండలో దాహం వేస్తూ ఉంటుందన్నారు. వేసవి కాలాన్ని దష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపి ప్రజలు సద్వినియెగం చేసుకోవాలని కోరారు.అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు,పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

- ప్రత్యేక పూజలు : గోపాల్ నగర్‌లో ఉన్న శ్రీ సీతారామ మందిరాన్ని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సందర్శించారు.ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆక్రమిత ప్రభుత్వ భూములు క్రమబద్ధీకరణ

తహసీల్దార్ శ్రీచరణ్

విశాలాంధ్ర - అద్దంకి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరం కాని ఆక్రమిత ప్రభుత్వ భూములలో నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరించుకోవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినట్లు తహసిల్దార్ శ్రీచరణ్ గురువారం తెలిపారు.ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని నిర్మించుకున్న రేకుల షెడ్లు,ఆర్ సిసి డాబాలు క్రమ బద్ధీకరిస్తామన్నారు.ఈ స్కీమ్ బిపిఎల్, ఏపీఎల్ కుటుంబాలకు వర్తిస్తుందన్నారు. అవకాశాన్ని ఆక్రమణదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పోషకాహార లోపంపై అవగాహన

విశాలాంధ్ర - యద్దనపూడి : కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు పోషకాహార లోపంపై తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని తను బోద్దువారిపాలెంలో జరిగిన కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ సుజాత పాల్గొని అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలతో అధిక పోషకాలు గడించవచ్చని, రక్తహీనత తగ్గుతుందన్నారు.తల్లులకు వెయ్యి రోజుల సంరక్షణ పోషకాహారం గురించి వివరించారు.ఈనెల 8 నుంచి 22 వరకు గ్రామాలలో పక్షోత్సవాలలోజరుగుతాయన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.కోటేశ్వరరావు,,ఆశా వర్కర్ జె.పరిశుద్ధం,అంగన్వాడీలు ఏ.అనురాధ, వి.అశ్విని, ఏ.రేవతి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలపై తహసీల్దార్‌కి వినతి

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలులోని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కే.రవికుమార్‌ను కలసి తమ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వీఆంఏలు మాట్లాడుతూ తెలంగాణ మాదిరిగా పేనలు అమలు చేయాలని,నామినీ పిఆర్‌ఏలను రెగ్యులర్ చేయాలని,అర్హాత ఉన్నావారికి ప్రమోషన్లు కల్పించాలని కోరారు.తమ డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రంను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : వేసవి ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రంను ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని మాస్టారు కె.హరనాథ్‌బాబు అన్నారు.కీర్తిశేషులు పెళ్లూరి కృష్ణ ప్రసాద్,అయన కుమారుడు కీర్తి శేషులు పద్మ సందీప్‌ల జ్ఞాపకార్థం దాత పెళ్లూరి హనుమంతరావు స్పాన్సర్‌తో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజాంపట్నం వారి ఆధ్వర్యంలో నిజాంపట్నం మెయిన్ బజార్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రంను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ డి.బసవరాజు, కమిటీ మెంబర్ చావలి కోటేశ్వరరావు, నాగరాజు,ఆలమూరు కృష్ణారావు,నాళం సురేష్ కుమార్,సభ్యులు పాల్గొన్నారు.

నేడు బల్లికురవలో మంత్రి గొట్టిపాటి పర్యటన

విశాలాంధ్ర - బల్లికురవ : విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు మంత్రి కార్యాల యం సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30కు గుంటుపల్లి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో అదనపు తరగతుల గదులు నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నన్నారు. అనంతరం స్థానిక ఎం.పీ డీవో కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో పాల్గొంటారు.

ఘనంగా అభయాంజనేయ స్వామి వార్షికోత్సవం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండల కేంద్రమైన పిట్టలవానిపాలెంలోని కొత్తపేటలో వేంచేసియున్న అభయాంజనేయ స్వామి వారి 8వ వార్షికోత్సవం గురువారం కనుల పండువగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అర్చనలు,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

వేధింపులకు గురిచేస్తే చర్యలు తప్పవు - పట్టణ సీఐ రాంబాబు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రైవేట్ బ్యాంక్ సంస్థలు రుణాలు తీసుకున్న వాళ్ళను ఇబ్బందులకు గురి చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని పట్టణ సిఐ రాంబాబు, రూరల్ సర్కిల్ సీఐ హరికృష్ణ, బాపట్ల రూరల్ సీఐ శ్రీనివాసరావులు తెలిపారు. బాపట్ల పట్టణంలోని ప్రైవేట్ బ్యాంక్‌ల సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేట్ బ్యాంక్ సంస్థలు లోన్స్ వసూళ్ల పేరుతో రుణాలు తీసుకున్న వాళ్ళను వేదింపులకు గురి చేకూడదన్నారు. రుణాలు తీసుకున్న వారు సకాలంలో లోన్స్ చెల్లించకపోతే కంపెనీ ద్వారా లీగల్‌గా నోటీసుల అందజేసి కోర్టు ద్వారా మాట్లాడుకోవాలని అదేశాలు ఇచ్చారు. ప్రైవేట్ బ్యాంక్ సంస్థల సిబ్బంది ఎవరైన వేదింపులకు గురి చేశారని మా దృష్టికి వేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా 10 సంవత్సరాలు వరకు జైలు శిక్ష పడుతుందని తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- 36 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- రేపల్లె డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు వెల్లడి
- అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ దూడి

విశాలాంధ్ర - బాపట్ల : చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు అలవాటు పడి రైల్వే స్టేషన్‌లు, బస్టాండ్, సినిమా హాల్స్ వద్ద పార్క్ చేసిన ద్విచక్ర వాహ నాలను నకిలీ తాళంతో స్టార్ట్ చేసి దొంగిలించి తీసుకువెళ్ళే అంతర్రాష్ట్ర దొంగలు ముఠాను బాపట్ల జిల్లా రేపల్లె పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. జిల్లాలోని భట్టిప్రోలు గ్రామంలోని హోస న్న మందిరం వద్ద ఒక ఇంటి ఆవరణంలో ఉన్న మోటార్ సైకిల్ దొంగతనానికి గురైంది. జిల్లా ఎస్పీ తుషార్ దూడి ద్విచక్ర వాహనాల దొంగ తనం కేసులను సవాల్‌గా తీసుకొని రేపల్లె డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేమూరు సిఐ పసుపు లేటి వీరాంజనేయులు రేపల్లె రూరల్ సిఐ సురేష్ బాబుల సారధ్యంలో భట్టిప్రోలు, చెరుకుపల్లి ఎస్ఐలు శివయ్య, అనిల్ కుమార్ వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను బుధవారం అరెస్ట్ చేశారు. మీడియాతో డీఎస్పీ మాట్లాడుతూ తెనాలికి చెందిన పుట్టా శివశంకర్‌కు కోడి పందేల వద్ద చెరుకుపల్లి, భట్టిప్రోలు మండలాలకు చెందిన పీటా నాగ బాబు, దీపాల తేజ వెంకట శివనాగ విజయ కుమా ర్‌లతో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో శివ శంకర్ దొంగి లించిన వాహనాలను వారి వద్ద భద్రపరిచేవాడు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దిచక్ర వాహనాలకు పాల్పడుతున్న వారిని అరెస్టు చేసి రూ.25 లక్షల విలు వగల 36 ద్విచక్ర వాహ నాలను స్వాధీనం చేసు కున్నారు. ముద్దా యిలు బాపట్ల జిల్లాలో 5 , గుంటూరు జిల్లా లో 4 , నెల్లూరు జిల్లాలో 5, ప్రకాశం జిల్లాలో6, కృష్ణ జిల్లాలో 10, కర్నూల్ జిల్లాలో 1, ఈస్ట్ గోదావరి జిల్లాలో 2 , తెలంగాణా రాష్ట్రంలో 3 , మొత్తం 36 ద్విచక్ర వాహనాలను దొంగి లించారు. శివశంకర్‌పై తెనాలి 2టౌన్ పోలీస్ స్టేషన్లో మూడు దొంగతనం కేసులు నమోదు కాగా జైలు శిక్ష అనుభవించాడు. తెనాలి 3టౌన్ పిఎస్ నందు 2 దొంగతనం కేసులు, తెనాలి రూరల్ టౌన్ పిఎస్ నందు 2 దొంగతనం కేసులు, కొత్త పేట పిఎస్ నందు 1 దొంగతనం కేసు, దుగ్గిరాల పిఎస్ నందు 1 దొంగతనం కేసు, చిలకలూరిపేట రూరల్ పిఎస్ నందు 1 దొంగతనం కేసు, ఒంగోలు 2 టౌన్ పిఎస్ నందు 1 దొంగతనం కేసు, ఒంగోలు రూ రల్ పిఎస్ నందు 1 దొంగతనం కేసు, కనిగిరి పిఎస్ నందు 3 దొంగతనం కేసులు ఉన్నాయి. పీటా నాగ బాబు మీద చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ నందు చీటింగ్ కేసు ఉంది. రేపల్లె కోర్టు నందు విచారణ జరుగు తుందన్నా రు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కొని అరెస్ట్ చేసి ముద్దాయిల వద్ద నుండి 25 లక్షల విలువగల 36 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసు కోవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రేపల్లె డిఎస్పీ, వేమూరు,రూరల్ సీఐ లను, భట్టిప్రోలు, చెరుకుపల్లి ఎస్ఐ లను వారి సిబ్బందిని ఎస్పీ తుషార్ దూడి ప్రత్యేకంగా అభినందించారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే భవిష్యత్తు అంధకారం

సీఐ ఆర్.రాంబాబు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరం తీవ్ర చర్యలు ఉంటాయని భవిష్యత్తు అంధకారంగా మారుతుందని పట్టణ సీఐ ఆర్.రాంబాబు తెలిపారు. వ్యవసాయ కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై నిర్వహించబడిన కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటి విద్యార్థు లను ర్యాగింగ్ చేయడం ద్వారా వారిని భౌతికంగా మానసికంగా కృంగదీయటం అని తెలిపారు. ర్యాగింగ్ చేయడమంటే చట్ట వ్యతిరేక చర్యకు పాల్పడుతున్నట్లుగా విద్యార్థులు గ్రహించాలని, అది వారి భవిష్యత్తుపై తీవ్ర పరిణామాన్ని చూపు తుందన్నారు. ర్యాగింగ్ చేసిన విద్యార్థులకు ఆరు నెలల నుంచి ర్యాగింగ్ తీవ్రతను బట్టి జీవితకాలపు జైలు శిక్ష కూడా విధించ బడుతుందని హెచ్చరించా రు.ర్యాగింగ్‌కు గురైన విద్యార్థి అవమానానికిలోనై ఆత్మహత్యకు పాల్పడే పరిణామాలు సంభవించే అవకాశముందన్నారు. చిన్న చిన్న ఆనందాల కోసం జీవితాలతో ఆటలాడుకోరాదన్నారు. ప్రస్తు తం నడుస్తున్న సోషల్ మీడియా యుగంలో విద్యా ర్థులు ఎటువంటి సామాజిక వ్యతిరేక చర్యలకు పాల్పడినా అవి వెంటనే వీడియోలు వైరల్ అవుతున్నాయని పోలీస్ వ్యవస్థ నుంచి తప్పించుకోలేరని తెలిపారు. ప్రతి కళాశాలలో 21 మంది సభ్యులతో యాంటీ ర్యాగింగ్ కమిటీ ఉందని ప్రిన్సిపల్ పట్టణ సీఐ ఉపాధ్యాయులు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు తదితరులు ఉంటారని అన్నారు. విద్యార్థులు ఏదైనా ఇబ్బందులకు గురి గురైతే కళాశాల ప్రిన్సిపాల్, పోలీస్ సిబ్బంది లేదా హెల్ప్ లైన్ నంబర్ 18001805522 ని సంప్రదించాలని పట్టణ సిఐ రాంబాబు తెలిపారు. విద్యార్థులు చట్టా నికి అనుగుణంగా నడుచుకొని కళాశాల గౌరవాన్ని నిలపాలని మి తల్లిదండ్రులకు మంచి పేరు తీసు కురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫైనాన్స్ కంపెనీ ఆగడాల అరికట్టాలి

విశాలాంధ్ర - బాపట్ల : పేదల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు రిజర్వ్ బ్యాంక్ నిబంధన లకు విరుద్ధంగా అప్పులు ఇచ్చి వారి ప్రాణాలు బలిగొంటున్నారని బాపట్ల జిల్లా సీపీఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల తీరును తీవ్రంగా దుయ్య బట్టారు.గురువారం పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో భట్టిప్రోలు మండలం వెల్లటూరులోని చెన్నకేశవ నగర్ కాలనీకి చెందిన బాణావత్ పార్వతి తీసుకున్న అప్పునకు కిస్తీలు కట్టలేదన్న కారణంతో రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు విరుద్ధంగా తళఖా పెట్టిన ఇంటికి తాళం వేయ దంతోనే పార్వతి మనస్థాపనతో మృతి చెందార న్నారు. ప్రైవేటు ఆర్థిక సంస్థల ఆగడాలకు అడ్డు లేకుండా పోయిందన్నారు.అప్పులు ఇచ్చినంత మాత్రాన నిబంధనలకు విరుద్ధంగా బాధితులు చెల్లించాల్సిన అప్పునకు సంబంధించి తీవ్రమైన ఒత్తిళ్లకు గురిచేసి వారి ప్రాణాలతో ఫైనాన్స్ కంపెనీలు చెలగాటమాడుతున్నాయన్నారు. ప్రభుత్వం పేదలకు కట్టించి ఇచ్చిన గృహాలను,అసైన్డ్ భూములను తాకట్టు పెట్టుకొని వాటిపై అప్పులు ఇచ్చి రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు విరుద్ధంగా వసూళ్ళకు తెగబడి వారిని అనేక రకాలుగా హింసిస్తున్నారన్నారు. పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఫైనాన్స్ కంపెనీల ఆగడాల ను అరికట్టాలని ఆయన కోరారు.

హరిహర క్షేత్రంలో 19వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -చీమకుర్తి: గురువారం నుండి రెండు రోజులపాటు శ్రీ హరి హర క్షేత్రం 19వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఆలయ ధర్మకర్తలు ఒక ప్రకటనలో తెలియజేశారు. శ్రీ హరి హర క్షేత్రం ప్రతిష్టించి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుని 19 వార్షికోత్సవంలోకి అడుగుపెట్టిన సందర్భంలో ఏప్రిల్ 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 12వ తేదీ వరకు శ్రీ హరిహర క్షేత్రంలో 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు శిద్దా రాఘవరావు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు వివిధ ఆలయ ఆస్థాన పండితులు రాష్ట్రంలో ప్రఖ్యాతిగాంచిన వేద పండితులు పాల్గొంటారని తెలిపారు. హరిహర క్షేత్రంలో రెండు రోజులు పాటు జరిగే హోమాలు విశేష పూజా కార్యక్రమాలు అయ్యప్ప స్వామి మహా పడి భజన మహా పూర్ణాహుతి నగరోత్సవం శాంతి కల్యాణంలో భక్తులు పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించాలని శిద్దా రాఘవరావు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

కొర్రపాటివారిపాలెంలో రాజకీయ రగడ

◆ పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయితీ
◆ అధికార పార్టీకి కొమ్ముకాసారంటూ ఎస్సైపై ఆరోపణలు
◆ కేవీ పాలెం కార్యకర్తకు గాయాలు
◆ రిమ్స్‌కి తరలింపు
◆ ఎస్పీని కలిసేందుకు సిద్ధమైన జిల్లా వైసీపీఅధ్యక్షుడు

విశాలాంధ్ర- తాళ్లూరు: అభివృద్ధి పనులు అడ్డుకుంటూ అధికార ప్రతి పక్ష పార్టీలు ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్న నేపధ్యంలో పంచాయితీ పోలీస్ స్టేషన్ కి చేరింది. పోలీస్ స్టేషన్లో వైపీపీ కార్యకర్త విష్ణును ఎస్సై మల్లిఖార్జున రావు కొట్టటంతో వైసీపీ శ్రేణులు జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్పీని కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించేందుకు సిద్ధమైనారు. వివరాలలోనికి వెలితే.... కెవీ పాలెంలో గత ప్రభుత్వంలో జల జీవన్ మిషన్లో రూ.80 లక్షల నిధులతో ఓవర్ హెడ్ ట్యాంక్, పైపులు మంజూరు అయ్యాయి. దాదాపు రూ.40 లక్షల మేర పనులు పూర్తి అయ్యాయి. అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో ఏ పంచాయితీ పనులు ఆ పంచాయితీలోని సర్పంచిలు చేసుకోవాలంటూ అధిష్టానం తీర్మాణం చేసారు. ఈ తరుణంలో వైసీపీ కార్యకర్త విష్ణు, శరత్ లుచేసిన పనులు నిలిచి పోయి, కొంత మేర బిల్లులు ఆగిపోయాయి. ఈ తరుణంలో నూతనంగా కెవి పాలెం నుండి వెల్లం పల్లి రోడ్ వరకు మైనర్ కాలువపై రూ. 15 లక్షలతో సీసీ రోడ్డు మంజూరు అయ్యాయి. దీనిని టిడిపి నాయకులు గొల్లపూడి వేణుబాబు పూర్తి చేసారు. దీనిపై వైసీపీ నాయకులు అధికారులకు ఫిర్యాదులు చేయటంతో రగడ మొదలైనది. ఇదే తరుణంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి పుట్టిన రోజు వేడుకలను, ఓ అభిమాని మొక్కుబడి కార్యక్రమాలకు గ్రామానికి డాక్టర్ బూచేపల్లి రావటంతో ఫ్లేక్సీలు ఏర్పాటు చేసారు. అదే రోజు కొందరు ఆకతాయిలు ఆ గ్రామ సర్పంచి శ్రీదేవి, రామయ్య నివాసంపై ఖాళీ సీసాలు, గ్లాస్లు వేసారంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. ఫిర్యాదును విచారించే నిమిత్తం వైసీపీ కార్యకర్తలు విష్ణు, శరత్,టిడిపి నాయకులు వేణు, సర్పంచి రామయ్యలను పిలిపించి ఎస్సై మాట్లాడారు. ఎస్సై ముందే ఒకరి కొకరు రెట్టించు కోవటంతో ఎస్సై ఇరువురిని మందలించి బయటకు పంపించి వేసారు. ఇరు పార్టీల కార్యకర్తలను చూసి అధికార, ప్రతి పక్ష పార్టీ నేతలు దూషణలను దిగటంతో క్రొపోద్రోకుడైన ఎస్సై స్టేషన్ వద్ద ఇటువంటి పనులు చేస్తారంటూ వైసీపీ నేతలకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ఈనేపథ్యంలో విష్ణు దెబ్బలతో రిమ్స్ చికిత్స నిమిత్తం వారి బంధువులు తీసుకువెళ్లారు. విషయం తెలుసుకున్న వైసీసీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి రిమ్స్ కి వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకుని గురువారం తెల్లవారు జాము వరకు ఉండి వచ్చారు. వైసీపీ కార్యకర్తలకు జరిగిన అన్యాయంపై జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ ను కలిసి తెలపటానికి సిద్ధం అయ్యారు. ఈ ఘటనపై ఎస్సై మల్లిఖార్జున రావును వివరణ కోరగా సర్పంచి ఫిర్యాదు మేరకు వైపీపీ కార్యకర్త విష్ణు మరో నలుగురిపై కేసు నమోదు చేసామని, తాము కౌన్సిలింగ్ మాత్రమే ఇచ్చామని తెలిపారు.

రేపు సామాజిక ప్రజా వేదిక

విశాలాంధ్ర -సంతనూతలపాడు :స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఈనెల 12న శనివారం ఉదయం 10 గంటలకు జాతీయ ఉపాధి హామీ పథకం పై సామాజిక ప్రజావేదిక కార్యక్రమం జరగనున్నట్టు సంతనూతలపాడు ఎంపీడీవో. డి సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు సర్పంచులు, ఎంపీటీసీలు కార్యదర్శులు సిబ్బంది హాజరు కావాలని కోరారు.

రామతులసమ్మకు ఘన నివాళులు

విశాలాంధ్ర-కొండపి : మండలంలోని అనకర్లపూడి గ్రామానికి చెందిన మండల వైస్ ఎంపీపీ వేముల వెంకటప్రసాద్ తల్లి రామతులసమ్మ దశదిన కర్మకు గురువారం కొండపి వైఎస్ఆర్సిపి మాజీ సమన్వయకర్త డాక్టర్ మాదాసి వెంకయ్య హాజరయ్యారు. రామతులసమ్మ చిత్రపటానికి పూలదండలు వేసి వైస్ ఎంపీపీ ప్రసాద్ కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఆయనతో పాటు మండల వైఎస్సార్సీపీ మాజీ అధ్యక్షులు గోగినేని వెంకటేశ్వరరావు, మండవ మాలకొండయ్య, బచ్చల కోటేశ్వరరావు, పరుచూరి శ్రీనివాసరావు, వేముల రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-ఒంగోలు : సంతపేట శ్రీ షిరిడి సాయిబాబా మందిరం మరియు మేము సైతం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్మార్ట్ విజన్ కంటి హాస్పిటల్ వారి ఉచిత కంటి వైద్య శిబిరం సంతపేట సాయిబాబా మందిరం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంతపేట శ్రీ షిరిడి సాయిబాబా మందిరం శ్రీ సాయి పాద సేవకులు, ట్రస్ట్ చైర్మన్ శ్రీ అలహరి చెంచలరావు గారు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ అలహరి చంచల్రావు మాట్లాడుతూ సంతపేటలోని సాయిబాబా మందిరం నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన మేము సైతం ఫౌండేషన్ వారికి మేము ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మేము సైతం ఫౌండేషన్ చైర్మన్ జనసేవ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నవరపాడు, సంతపేట, రాంనగర్, అగ్రహారం గేటు పలు ప్రాంతాల్లోని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కళ్ళు చెక్ చేసుకుని వారికి ఉన్న సమస్యలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ సాయి పాద సేవకులు ట్రస్ట్ చైర్మన్ అలహరి చెంచలరావుకి ధన్యవాదములు తెలిపారు. ఆలయ కోశాధికారి పగడాల కృష్ణమోహన్, మేనేజర్ వెంకట్రావు , సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష, కార్యక్రమం డైరెక్టర్ భూపతి రమేష్, చందమామ విద్యా కేంద్రం కరస్పాండెంట్ ఈవీఎస్ లక్ష్మీ, స్మార్ట్ విజన్ కంటి హాస్పిటల్ గోపీచంద్, హాస్పిటల్ సిబ్బంది, మేము సైతం ఫౌండేషన్ సభ్యులు,సంతపేట సాయిబాబా మందిరం భక్తులు పాల్గొన్నారు.

16న పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం తుది శ్వాస వరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి రాజీలేని పోరాటాలను కొనసాగించి రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీ కనిగిరి పట్టణంలో నిర్వహించినట్లు ఆర్యవైశ్య అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండు రాకేష్ లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో పాల్గొనాలని కోరుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా లతో పాటు శాసనసభ్యులు, ఎంపీ మరియు జిల్లా అధికారులను కలిసి స్వయంగా ఆహ్వానించినట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అధికారికంగా జరుగుతున్న అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలకు జిల్లాలోని ఆర్యవైశ్యుల తో పాటు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పార్టీలకు, వర్గాలకు రహితంగా పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దుండు రాకేష్, ఆర్యవైశ్య సంఘం నాయకులు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణలు కోరారు.

అంగన్‌వాడీలో పోషణ పక్వాడ

విశాలాంధ్ర-పిసిపల్లి : పోషణ పక్వాడపై పెద అలవలపాడు సెక్టార్ పరిధిలోని రామాపురం అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులు బాలింతలకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జరీనా ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వం గర్భవతులకు బాలింతలకు చిన్నారులకు అందించే పోషక విలువలతో కూడిన పదార్థాలను సద్వినియోగపరుచుకోవాలని కోరారు రక్తహీనత గలవారిని గుర్తించి వారికి అన్ని విధాల చేయూతనివ్వనున్నట్లు అన్నారు ఈ నెల 22 వరకు మండలంలోని అన్ని కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆరోగ్యం పట్ల వారికి అవగాహన కల్పించనున్నట్లు ఎక్కువ పోషక విలువలు కలిగి ఉండే తృణధాన్యాలను తప్పనిసరిగా తీసుకోవాలని బాలింతలకు గర్భవతులకు సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఆశా వర్కర్లు గర్భవతులు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరోగ్య జీవన శైలిని ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని పై రెడ్డిపాలెం గ్రామంలో గురువారం అంగనవాడి కేంద్రంలో రెండవ రోజు పోషణ పక్వాడ కార్యక్రమం పై పిల్లల తల్లిలకు అవగాహన కల్పించారు. అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ పోషకారా లోపాన్ని ఎదుర్కోవటం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం లక్ష్యంగా దేశవ్యాప్తంగా పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. పోషణ్ అభియాన్ చొరవ కింద మహిళా మరియు శిశువు అభివృద్ధికి నాలుగు కీలక అంశాలపై దృష్టి కేందంకించబడింది. జీవితంలోని కీలకమైన మొదటి 1000, కమ్యూనిటీ బెస్ట్ మేనేజ్మెంట్ ఆఫ్ అక్యూట్ మాల్ న్యూట్రిషన్ (సీఎం ఏ ఎం) విధానం ద్వారా పోషకాహార లోపాన్ని నిర్వహించడం ద్వారా పోషణ్ ట్రాకర్ యొక్క లబ్ధిదారుల మాడ్యూల్ ను ప్రాచుర్యం పొందటం కూడా దీని యొక్క లక్ష్యం. ఈ కాలంలో పిల్లల పెరుగుదల మరియు అభివృద్ధికి చాలా కీలకం పోషణ్ పక్వాడ మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది తల్లి పోషకాహారం. ఇది ప్రత్యేకంగా తల్లి పాలు ఇవ్వడం మరియు అనుబంధ దాన వంటి పద్ధతులు కూడా ప్రోత్సహిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డబ్ల్యు డబ్ల్యు లు రంగ లక్ష్మి, జీ సత్యవతి, ఏ డబ్ల్యు హెచ్ లు అనిత, శివ పార్వతి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారులు దాడులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో అక్రమ విద్యుత్ వినియోగిస్తున్న వారిపై దాడులు చేసి 39 మంది పై కేసులు నమోదు చేయడం జరిగిందని 1లక్షా 78 వేల అపరాధ రుసుము విధించటం జరిగిందని ఒంగోలు విద్యుత్ డిపిడిఈ హైమావతి దర్శి డి ఈ శ్రీనివాసరావు తెలిపారు. మండల కేంద్రమైన కొనకడమిట్లలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో సమావేశం నిర్వహించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డివిజన్లోని విద్యుత్ విజిలెన్స్ అధికారులు ఏడీలు సిబ్బంది మొత్తం 42 టీములుగా ఏర్పడి 3000 సర్వీసులను తనిఖీ చేయడం జరిగిందని వారి పేర్కొన్నారు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తే వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు .ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు ఈ కార్యక్రమంలో పొదిలి డిప్యూటీ ఇంజనీర్ హరిబాబు, దర్శి ఏడి కృష్ణారెడ్డి, చీమకుర్తి ఏడి ఆర్ మోహన్ రావు, కనకనమిట్ల విద్యుత్ ఏఈ ఎస్ వీరబ్రహ్మం డివిజన్లో విజిలెన్స్ అధికారులు, విద్యుత్ సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో అలసత్వం వద్దు

ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర - బాపట్ల : కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని అలసత్వం వహించొద్దు అని లోక్‌సభ ప్యానల్ స్పీకర్,బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ అధికారులకు సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో దిశ డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్, మానిటరింగ్ కమిటీ సమావేశం పార్లమెంటు సభ్యులు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టిన పనులను అలసత్వం లేకుండా పూర్తి చేయాలన్నారు.జిల్లాను అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పది రకాల కార్యక్రమాలను సీఎం నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారన్నారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధులతో మండల కేంద్రాల్లోలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు.జిల్లాలోని ప్రతి గ్రామంలో హౌస్ హోల్డ్ సర్వే చేపట్టి శిక్షణ ఇవ్వడానికి గుర్తించాలని ఆయన చెప్పారు. జిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద రాబోయే సంవత్సరంలో 76 లక్షల పని దినాలను కూలీలకు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో రహదారుల మరమ్మత్తులను ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఆయన అధికారులు చెప్పారు.జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.వేసవి సీజన్ దృష్ట్యా ఎక్కడ కూడా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా మే నెలలో మరొకసారి తాగునీటి పథకాలను నింపుకోవాలని ఆయన చెప్పారు.జిల్లాలో అమృత ధరా మెగా ప్రాజెక్ట్ రూ.3500 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో మంజూరు చేసిన అభివృద్ధి పనులను పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా రక్షిత మంచినీటి పథకాలను కృష్ణా జలాలు,సాగర కాలువల ద్వారా నింపడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లాలో తాగునీటి పథకాల మరమ్మతుల కోసం జలజీవన్ మిషన్ కింద 400 పనులు రూ.149 కోట్లలతో ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,ప్రకాశం జిల్లా పరిషత్ సీఇఓ చిరంజీవి,గుంటూరు జిల్లా పరిషత్ సీఇఓ బోసు,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వై. వెంకటేశ్వరరావు, గ్రామీణనీటి సరఫరా శాఖ ఎస్.సి అనంత రాజు,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర - అద్దంకి : మండలంలోని తిమ్మాయపాలెం ఎస్సీ కాలనీలో ఉన్న ఎంపీపీ పాఠశాల వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చీరాల డిప్యూటీ డీఈవో గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల యొక్క నైపుణ్యాలు గణనీయంగా పెరిగాయన్నారు.తల్లిదండ్రులను తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు.కార్యక్రమంలో ఎంఈఓ సుధాకర్, పాఠశాల హెచ్ఎం రమణారెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

డీఎస్సీ ఆన్‌లైన్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి

విశాలాంధ్ర - నిజాంపట్నం : డీఎస్సీ-2025 రిక్రూట్‌మెంట్ పరీక్షల కు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ పొందుటకు అర్హులైన బీసీ, ఈబీసీ,ఎస్సీ,ఎస్టీ కులాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎన్. నాగలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉచిత ఆన్‌లైన్ శిక్షణ పొందేందుకు అభ్యర్థులు టెట్ పరీక్ష ఉత్తీర్ణతై ,టీటీసీ మార్కుల ఆధారంగా తుది ఎంపిక జరుగుతుందని చెప్పారు.కావున దరఖాస్తు చేసుకునే అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా తోపాటు పదో తరగతి,టీటీసీ-టెట్ మార్కుల లిస్టులు,కుల-ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, బ్యాంకు పాస్ బుక్,రెండు పాస్‌ఫోర్టు సైజ్ ఫోటోలు జతపరిచి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారి వారి కార్యాలయం బాపట్ల జిల్లా వారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు సెల్ : 9963633578, 6309335544లను సంప్రదించాలని ఎంపీడీవో సూచించారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : స్థానిక నల్లగాంధీ బొమ్మ కూడలి వద్ద ఉన్న శ్రీగంగా భ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వర స్వామి వారి 406వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ అర్చకులు స్వర్ణ భాస్కర శర్మ నిర్వహించిన ధ్వజారోహణ కార్యక్రమంతో ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ 11వ తేదీ స్వామివారి నగరోత్సవం అనంతరం కల్యాణోత్సవం జరుగుతుందన్నారు.12వ తేదీ స్వామి వారి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ

విశాలాంధ్ర - రేపల్లె : చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం 89వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని భట్టిప్రోలులోని చేనేత కార్మిక సంఘం కార్యాలయం వద్ద గురువారం చేనేత కార్మిక సంఘం జెండాను సీనియర్ చేనేత కార్మికులు కౌతరపు పార్థసారథి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చేనేత కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి,ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం వర్ధిల్లాలి,కార్మికుల సమస్యలను పరిష్కరించాలి, చేనేత వస్త్రాలపై జీఎస్టీని రద్దు చేయాలి,చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలంటూ పెద్ద ఎత్తున కార్మికులు నినాదాలు చేశారు.అనంతరం బాలాజీ,ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావులు మాట్లాడుతూ పాలకులు మారుతున్న చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయం తర్వాత అతి రెండవ పెద్ద పరిశ్రమగా గుర్తింపు పొందిన చేనేతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయింపులు మొండిచేయి చూపుతున్నాయని బాలాజీ,రామకోటేశ్వరావులు ఆరోపించారు.రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలకు తక్షణమే పాలకవర్గ ఎన్నికలు నిర్వహించడంతోపాటు,సహకార సంఘాలకు వివిధ రాయితీల రూపంలో ప్రభుత్వం చెల్లించవలసిన 172 కోట్ల రూపాయల బకాయిలను తక్షణమే తక్షణమే చెల్లించాలని,చేనేత వస్త్రాలపై కేంద్ర ప్రభుత్వ విధించిన జీఎస్టీని రద్దు చేయాలని,11 రకాల వస్త్ర రిజర్వేషన్లను అమలు చేయాలని బాలాజీ,రామ కోటేశ్వర రావులు పాలక ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు కె.వీర మోహన్‌రా వు,కౌతరపు పార్ధ సారధి,వి.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాస చక్రవర్తి,సీపీఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో బాపట్ల మండలంలో అర్హులైన 8 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అందజేశారు.చెక్కులు అందుకున్న వారిలో తోటకూర నాగమణి,మెట్ల శివనాగేశ్వరమ్మ,పల్లా సామ్రాజ్యం,మద్దిబోయిన పెద్ద వెంకటేశ్వర్లు,నక్కల వెంకట్రావు,నూతక్కి వీరయ్య,ఇందేటి గోపి కుమార్ యాదవ్,దబ్బకోటి సామ్రాజ్యంలు ఉన్నారు.

కస్టమర్లను వేధింపులకు గురిచేస్తే చర్యలు: డీఎస్పీ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - రేపల్లె : ఫైనాన్స్ కంపెనీ ఏజెంట్లు కస్టమర్లను ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రేపల్లె డిఎస్పి ఏ.శ్రీనివాసరావు అన్నారు. రేపల్లె డిఎస్పి కార్యాలయంలో పట్టణంలోని మైక్రో ఫైనాన్స్ రికవరీ ఏజెంట్లు ఫైనాన్స్ మేనేజర్లతో డీఎస్పీ సమావేశం నిర్వహించి ఫైనాన్స్ రికవరీ సమయంలో రికవరీ ఏజెంట్లు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రవర్తన నియ మాలు మేరకు పలు సూచనలు చేశారు. ఇటీవల పలు ఫైనాన్స్ కంపెనీ ఏజెంట్లుపై పలు ఆరోపణలు వస్తున్నందున ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగులు తప్పకుండా చట్టబద్ధంగా కంపెనీ నిబంధనలను పాటించి కస్టమర్లను వేధింపులకు గురి చేయవద్దని అలా గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేపల్లె పట్టణ సీఐ మల్లికార్జునరావు,ఫైనాన్స్ కంపెనీ రికవరీ ఏజెంట్లు,మేనేజర్లు పాల్గొన్నారు.

భారత్ సేవా విభూషణ్ నేషనల్ అవార్డుకి శ్రీనివాసరావు ఎంపిక

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : పిట్టలవానిపాలెం శాఖా గ్రంథాలయాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ మోర్ల శ్రీనివాసరావుకు ఆయన చేసిన సేవలు గాను అంతర్జాతీయ మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.చక్రవర్తి భారత్ సేవా విభూషణ్ నేషనల్ అవార్డు 2025కి ఎంపిక చేశారు.ఈ అవార్డును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈ నెల 14న హైదరాబాదులో సిటీ కల్చరల్ సెంటర్‌లో డాక్టర్ మోర్ల శ్రీనివాసరావు అందుకోనున్నారు.గ్రంథాలయ అధికారి డాక్టర్ మోర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ అవార్డుకి నన్ను ఎంపిక చేసిన మనం ఫౌండేషన్ చైర్మన్‌కి అలాగే ఎంపిక కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా అవార్డుకు ఎంపికైన డాక్టర్ మోర్ల శ్రీనివాసరావును బాపట్ల జిల్లాలోని పలువురు ప్రముఖులు,శ్రేయోభిలాషులు,గ్రంథాలయ పాఠకులు శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి అవార్డులను మరెన్నో అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

చావలిలో పోషన్ పక్వాడ్

విశాలాంధ్ర - వేమూరు : గర్భిణీలు బాలింతలకు పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అంగన్వాడి సూపర్వైజర్ అమృతవాణి తెలియజేశారు. గురువారం మండలంలోని చావలి గ్రామంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆరోగ్యపరమైన విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచనలు పాటించాలని గుర్తు చేశారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు ఉన్నారు.